1. డొమెస్టిక్ వర్కర్స్‌కు విజ‘ప్తి... కోవిడ్ 19 వైరస్ అంతకంతకూ వ్యాప్తి చెందుతోంది. ఈ సమయంలో మీ ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించడం అత్యంత అవసరం. జ్వరం, దగ్గు, శ్వాసం తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంటే వెంటనే మీ యజమానికి తెలియజేయండి. లేదంటే మీరే స్వయంగా ఖతర్ దేశం అందుబాటులో ఉంచిన కోవిడ్ 19 హాట్‌లైన్ 16000 నంబరుకు ఫోన్ చేయండి. మీ వల్ల కాక ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడితే అంబులెన్స్ కోసం 999 నంబరకు ఫోన్ చేయండి. ఉచిత వైద్యసదుపాయం అందుతుంది. మీకు హెల్త్ కార్డ్, ఖతర్ ఐడి కార్డ్ లేకపోయినా.

2. డొమెస్టిక్ వర్కర్స్‌కు విజ్ఞప్తి... ఒకవేళ మీలో కోవిడ్ 19 లక్షణాలు కనపడితే కంగారు పడాల్సిందేమీ లేదు.. అధికార సిబ్బంది మిమ్మల్ని ఐసోలేషన్ వార్డ్‌కు తరలించి కోవిడ్ 19 నిర్ధారణకు వైద్య పరీక్షలు చేస్తారు. కోవిడ్ 19 ఉన్నట్టు తేలితే.. కావల్సిన వైద్యసదుపాయాలతోపాటు ఉచితంగానే భోజన, వసతి సౌకర్యాలనూ కల్పిస్తారు. మీరు కోలుకునే వరకు మీ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. మరింత సమాచారం కోసం వర్కర్స్ కు అందించే మీ ఆరోగ్యం.. ఉపాధి అనే కీ నోట్‌ను చదవుకోండి.

3. డొమెస్టిక్ వర్కర్స్‌కు విజ్ఞప్తి.... కోవిడ్ 19 మహమ్మారికి సంబంధించిన పరిస్థితులు, అధికారిక సమాచారం కోసం ఫేస్‌బుక్‌లోని ఎమ్ఓపీహెచ్ (ఖ్యఏ), అఈఔ అ, ఏఇ పేజీలను చూడండి. అదనపు సమాచారం కోసం మీ యజమానినీ అడిగి తెలుసుకొని నిర్ధారించుకోవచ్చు.

4. డొమెస్టిక్ వర్కర్స్‌కు విజ్ఞప్తి.... కోవిడ్ 19 మహమ్మారి విరుచుకు పడుతున్న ఈ సమయంలో మీ ఆరోగ్యాన్ని మించింది లేదు. అందుకే విశ్రాంతి, విరామం లేకుండా పనిచేయొద్దు. మధ్యమధ్యలో విరామం తీసుకోండి.. విశ్రాంతి పొందండి. వ్యక్తిత శుభ్రత పాటించండి. చట్టప్రకారం రోజుకు పది గంటలకు మించి పనిచేయకూడదు.

5. డొమెస్టిక్ వర్కర్స్‌కు విజ్ఞప్తి.. కోవిడ్ 19 నేపథ్యంలో ప్రభుత్వం బయటకు వెళ్లడాన్ని, గుంపులు గుంపులుగా సంచరించడం పట్ల ఆంక్షలు విధించింది. అందుకే మీ వారంతపు సెలవు నాడు బయటకు వెళ్లొద్దు. అలాగని మీరు సెలవు తీసుకోకుండా పనిచేయాల్సిన అవసరం లేదు. వేతనంతో కూడి వారంతపు సెలవు మీ హక్కు. తీసుకోవచ్చు. ఇంట్లోనే విశ్రాంతి పొందొచ్చు.

6. డొమెస్టిక్ వర్కర్స్‌కు విజ్ఞప్తి.. కోవిడ్ 19 మహమ్మారి విస్తరిస్తున్న నేపథ్యంలో మీ ఆరోగ్యం ఎంత ముఖ్యమో ఇల్లు, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం అంతే ముఖ్యం.. అవసరం కూడా. చేతులు శుభ్రపర్చుకోవడానికి హ్యాండ్ శానిటైజర్స్, ముక్కు, నోటి రక్షణ కోసం మాస్క్, చేతులకు గ్లోవ్స్ ఇవ్వమని మీ యజమానిని అడగండి.

7. డొమెస్టిక్ వర్కర్స్ కు విజ్ఞప్తి... కోవిడ్ 19 మహమ్మారి విస్తరిస్తున్న నేపథ్యంలో వ్యక్తిగత శుభ్రతను నిర్లక్ష్యం చేయొద్దు. వంట చేసేముందు..చేసిన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోండి. అలాగే కుటుంబంలోని వృద్ధులు, జబ్బు పడ్డ వాళ్ల పట్ల, వాళ్ల అవసరాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి.

8. డొమెస్టిక్ వర్కర్స్‌కు విజ్ఞప్తి.. కోవిడ్ 19 మహమ్మారి విస్తరిస్తున్న నేపథ్యంలో  ఇంట్లో వాళ్లకు డబ్బులు ఎలా పంపాలి.. వాళ్లతో ఎలా మాట్లాడాలి అనే ఆందోళన వద్దు. నిక్షేపంగా ఇంటికి డబ్బులు పంపవచ్చు. ఊరెడూ మొబైల్ మనీ, వొడాఫోన్, మనీగ్రామ్, వెస్టర్న్ యూనియన్ వంటి వాటి ద్వారా లేదా ఇతర ఆన్‌లైన్ సౌకర్యాల ద్వారా ఎప్పటిలాగే మీ ఇళ్లకు మీరు డబ్బు పంపించుకోవచ్చు.

9. డొమెస్టిక్ వర్కర్స్‌కు విజ్ఞప్తి.. కోవిడ్ 19 మహమ్మారి అందరినీ భయకంపితులను చేస్తోంది. ఈ భయాన్ని, దిగులును పోగొట్టుకొని ప్రశాంతంగా, ఆరోగ్యంగ ఉండాలంటే మీ కుటుంబ సభ్యులు, ఆప్తులు, ఆత్మీయులు, సన్నిహితులతో ఫోన్‌లో మాట్లాడండి.   మీ యజమానితో మాట్లాడండి.  మానసిక ఒత్తిడి, ఆందోళన తగ్గించుకొనేందుకు మాట సహాయం తీసుకోండి. ఒకరికొకరం అండగా ఉండాల్సిన అవసరం ఇది.

10. డొమెస్టిక్ వర్కర్స్‌కు విజ్ఞప్తి..  కోవిడ్ 19 మహమ్మారి విస్తరిస్తున్న నేపథ్యంలో వీలయినంత వరకు ఇంట్లోనే ఉండండి.  అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వచ్చినా..  చుట్టుపక్కల వాళ్లతో భౌతిక దూరం పాటించండి. శుభ్రపరచుకోకుండా చేతులను మొహమ్మీదకు తీసుకెళ్లవద్దు. ఆల్కహాలుతో కూడిన హ్యాండ్ శానిటైజర్‌తో తరచుగా చేతులు శుభ్రపర్చుకోండి.

11. డొమెస్టిక్  వర్కర్స్‌కు విజ్ఞప్తి..  ఒక్క విషయం గుర్తుంచుకోండి... మీ హక్కులకు భంగం వాటిల్లుతోందని మీకు అనిపిస్తే .. ఇప్పుడు అంటే కోవిడ్ 19 మహమ్మారి విస్తరిస్తున్న అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో కూడా మీ హక్కుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం స్పందిస్తుంది. మీరు సంప్రదించిన నంబరు.. 40280661.మినిస్ట్రీ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ డెవలప్‌మెంట్ , లేబర్ అండ్ సోషల్ అఫైర్స్.